


జూన్ : 24 మంగళవారం సంపుటి : 29 సంచిక : 143



## రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం
## కూటమి నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 23): జిల్లాలో కూటమి నాయకులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్ అన్నారు. సోమవారం పలువురు బిజెపి నాయకులు, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల పెద్దారవీడు మండలంలో టీడీపీ, బీజేపీ నాయకుల నడుమ జరిగిన పరిణామాలను చర్చించారు. మండల స్థాయి నాయకులు, మోడీకి చెప్పుకో పోండని బీజేపీ నాయకులతో ఘర్షణ పడడం విచారకరమని ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వ్యాఖ్యానించారు. కలిసి కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించుకుందామని ఆకాంక్షించారు. చిన్నచిన్న విషయాలు రాష్ట్ర నాయకుల దృష్టికి పోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. దీనిపైన ఎరిక్షన్ బాబు సానుకూలంగా స్పందించి,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని హామి ఇచ్చారు. గూడూరిని కలిసిన వారిలో మార్కాపురం బిజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డుకు విముక్తి

- లెగసీ వేస్ట్ మేనేజ్మెంట్‌తో పరిష్కారం
- ఎమ్మెల్యే కందుల కృషిని అభినందించిన ప్రజలు

అగ్ని ఎఫెక్ట్

<u>అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 23)</u>



పట్టణంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్‌కు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారం, మునిసిపల్ కమీషనర్ నారాయణ కృషితో ఇది సాధ్యమైంది. సంవత్సరాల తరబడి పేరుకు పోయిన 35 వేల మెట్రిక్ టన్నుల వృథా పదార్థాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. లెగసీ వేస్ట్ మేనేజ్మెంట్ పథకం కింద ఈ వ్యర్థాల ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు.ఐదు ఎకరాల డంపింగ్ యార్డ్‌ను విభజించి, ఆధునిక యంత్రాల సహాయంతో వ్యర్థాలను వర్గీకరించి, ప్రాసెసింగ్ చేయడం ద్వారా వాటిని విక్రయించే విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల దరిమడుగు వంటి ప్రాంతాల్లో వాయు, నీటి కాలుష్యం తగ్గడంతో పాటు, ఆరోగ్య సమస్యల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఈ సందర్భంగా దరిమడుగు వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గతంలో రోజూ ఈ మురికి దుర్గంధం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు అయితే శ్వాస తీసుకోవడానికి గాలిలో స్వచ్ఛత కనిపిస్తోందని చెప్పారు. మార్కాపురం ప్రజలు ఈ కృషిని అభినందిస్తూ, పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఏళ్ల తరబడి పేరుకుపోయిన వ్యర్థాలకు శాశ్వత పరిష్కారం దొరికింది. మార్కాపురం మున్సిపాలిటీ ఈ విధంగా ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తోంది అని ఎమ్మెల్యే కందుల వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు నాలి కొండయ్య యాదవ్,మహమ్మద్, చిన్న శిక్షావలి, బాబి, చిలకపాటి లింగమయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల వారి, జార్జ్ కాలేజ్ రామానుజుల రెడ్డి, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అగ్ని కథనాలతో కదిలిన యంత్రాంగం ...

'ఆ గ్రామంపై పగపట్టిన పొగ' శీర్షికతో అగ్ని పత్రికలో కథనం ఇచ్చింది. న్యూస్ చానల్‌లో కూడా వార్తలు ఇవ్వడంతో కమీసనర్ నారాయణరావు స్పందించారు. పలుమార్లు డంపింగ్‌యార్డు నుండి పొగ కాకుండా చర్యలు తీసుకున్నారు. అయితే శాశ్వత పరిష్కారం కోసం ఆయన, ఎమ్మెల్యే కందుల వద్ద సమస్యను ప్రస్తావించారు. ఈలోపుగా దరిమడుగు గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం, సిఎం కార్యాలయానికి వినతిపత్రం పంపడంతో ఎమ్మెల్యే కూడా దీనిపై దృష్టి సారించారు. మొత్తానికి దరిమడుగు వాసుల కష్టాలు గట్టెక్కినట్లయింది.


ఆ గ్రామంపై పగ పట్టిన పొగ ...!
- పొగ చంపేస్తుంది
- జబ్బుల బారిన పడుతున్న జనం
- పట్టించుకోని అధికార గణం
2లో
కార్యాలయంలో
డ్వామా విజిలెన్స్ అధికారి
ఝాన్సీ రాణి విచారణ

## సయ్యద్ మహబూబ్ బాషా ని పరామర్శించిన
## మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్, ఒంగోలు ( జూన్ 23) : పట్టణంలోని సంఘమిత్ర హాస్పిటల్ నందు మార్కాపురం పట్టణం 10వ వార్డ్ కు చెందిన సయ్యద్ మహబూబ్ బాషా చికిత్స తీసుకుంటుండగా, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదనికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా, బాషాను పరామర్శించి డాక్టర్ లను మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న
## మాజీ ఎమ్మెల్యే కేపీ



అగ్నిన్యూస్,బేస్తవారిపేట(జూన్ 23): ఎంపీపీ వేగినాటి ఓసురారెడ్డి మాతృమూర్తి కీ. శే. మంగమ్మ పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా బెస్తవారిపేట మండలం ఖాజీపురం లోని వారి నివాసం నందు ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు వారి వెంట ఉన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను నిలదీసిన
## యువశక్తి

- వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు



అగ్ని న్యూస్,ఒంగోలు (జూన్ 23): కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ పథకాల అమలులో వైఫల్యం చెందిన తీరును నిరసిస్తూ సోమవారం ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ ఎదుట వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యువత పోరు కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల హామీలను అమలు చేయాలనీ,నిరుద్యోగులకు అర్థవంతమైన అవకాశాలు కల్పించాలనీ, ప్రభుత్వ నిష్క్రియతను వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట యువత ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూఈ పోరాటం కేవలం యువత కోసమే కాకుండా ప్రభుత్వ బాధ్యతను గుర్తు చేయడం కోసం కూడా అని, యువత కోసం న్యాయమైన పోరాటం కొనసాగుతుందని, ప్రతి జిల్లాలో ప్రభుత్వం వైఫల్యాలను గుర్తు చేస్తూ వాటిని ఎండగట్టేందుకు నిరంతరం పోరాటం చేస్తామని అన్నా స్పష్టంచేశారు. జిల్లా యూత్ అధ్యక్షులు గొంగటి శ్రీకాంతరెడ్డి అధ్యక్షతన జరిగిన యువత పోరు కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువజన సంఘాలు,విద్యార్థులు,అన్ని వయస్సుల నాయకుల సమాఖ్య సభ్యులు పాల్గొని న్యాయ హక్కుల డిమాండ్ ప్లకార్డులు చేతబూని ఈ పోరాటం ఇప్పటితో ఆగదు ప్రభుత్వం స్పందించేవరకు మా ఈ యువత ఉద్యమం కొనసాగుతుందని నినదించారు.

# స్వంత ప్రాంతాల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలి

## సచివాలయ ఉద్యోగుల డిమాండ్



అగ్నిన్యూస్,మార్కాపురం (జూన్ 23): గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను సొంత మండలాల్లో, సొంత మున్సిపాలిటీల్లోనే విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్కాపురం మున్సిపాలిటీలో సోమవారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ జీవో నెం. 5 వల్ల ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, సొంత ప్రాంతాల్లో ఉద్యోగం చేసే హక్కు అందరికీ ఉండాలన్నారు. వార్డు,గ్రామస్థాయి అధికారులకు సొంత మండలాల్లో పనిచేయకూడదనే నిబంధనపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తక్కువ జీతాలు, ఎక్కువ పని అనే వాస్తవ పరిస్థితిని ఉద్యోగులు వివరిస్తూ, రికార్డు అసిస్టెంట్‌ల కంటే తక్కువ పే స్కేల్ కలిగి ఉన్నవారిని ఇతర మండలాలకు పంపడం అన్యాయమని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కుటుంబాలతో విడిపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అంతేగాక ఇప్పటివరకు రెండు నోటిఫైడ్ ఇంక్రిమెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 2.4 లక్షల వాలంటీర్ల పని భారాన్ని ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు మోస్తున్నారని, వారు నిత్యం వివిధ శాఖల సర్వేలు, డేటా ఎంట్రీలు, నిబంధనల ప్రకారం నివేదికలు సమర్పించడంలో నిమగ్నమవుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాలుగా సేవలో ఉన్నప్పటికీ, కొన్ని శాఖల్లో ప్రమోషన్‌లు లభించలేదని, మిగతా శాఖల్లో కూడా ప్రగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్‌లు ఇచ్చిన అనంతరం రేషనలైజేషన్ చేస్తే ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశముందని సూచించారు.

# ఘనంగా గానాల రామ్మూర్తి వర్ధంతి వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (జూన్ 23): విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు జమ్మోజు వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో సోమవారం విశ్వబ్రాహ్మణ జాతిపిత బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి 88వ వర్ధంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ముత్తలూరి మల్లికార్జున చారి మాట్లాడుతూ బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విశ్వబ్రాహ్మణ జాతికి చేసిన సేవలు కొని ఆడుతూ ఆయన 1930 మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఎమ్మెల్సీగా పని చేసారని ఆయన చొరవతో విశ్వబ్రాహ్మణులను బిసి బి లో చేర్చడం జరిగిందన్నారు. ఆయన విశ్వబ్రాహ్మణ జాతికి చేసిన సేవలు మరువలేనివి అని ఆ రోజుల్లోనే ఆయన చేసిన సేవలు మరువలేనివి అందుకే ఆయన్ని విశ్వబ్రాహ్మణ జాతిపిత అని పి ల్చుకుంటామని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు జమ్మో జు వెంకటేశ్వర చారి, గౌరవ అధ్యక్షులు గుంటూరు వెంకటాచారి,ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిబుద్ధోజు బాలయోగి, బుద్ధోజు విగ్నేష్ లు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ కొనుగోలుకు రైతుకు రశీదు అందజేయాలి

## మండల వ్యవసాయ అధికారి బుజ్జిబాయి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్23): సోమవారం మార్కాపురం మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపులను మార్కాపురం మండల వ్యవసాయ అధికారీ కె. బుజ్జి బాయ్ తనిఖీ చేయడం జరిగింది. రైతులు కొనుగోలు చేసినటువంటి ప్రతి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రైతులకి రసీదు రూపంలో బిల్ ని ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వము నిర్ణయించినటువంటి రేట్ల కంటే ఎక్కువ ధరలకు, నకిలీ విత్తనాలను అమ్మరాదని, ఒకవేళ అమ్మిన ఎడల కఠిన చర్యలు తీసుకోబడునని ఫర్టిలైజర్ షాపు డీలర్లకి మండల వ్యవసాయ అధికారీ బుజ్జి బాయ్ సూచనలు చేశారు. అదేవిధంగా మార్కాపురం మండలంలోని శ్రీ హరి ట్రేడర్స్, గ్రోమోర్ లని తనిఖీలు చేయడం జరిగింది.

# మహిమాన్విత గ్రంధం విష్ణు సహస్రనామావలి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్23):విష్ణు సహస్రనామావలి అద్భుతమైన మహిమన్విత గ్రంధం అని నెల్లూరుకు చెందిన కర్లపూడి కృష్ణ తెలిపార్. గురు పౌర్ణమి పర్వదినముల సందర్భంగా మార్కాపురం శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నందు విష్ణు సహస్ర నామ ప్రాధాన్యతను గురించి ఆయువ వివరించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణు సహస్ర నామావలి మహిమన్వితమైన గ్ర%శీ%ధమని రోజు ఒక్కసారి ఒక నామము చేసిన ఎంతో ఫలితం పొందవచ్చని బాబా చెప్పారని తెలిపారు. బాబా తన భక్తులను సప్త సముద్రాల దూరం వున్న పిచ్చుకకు దారంకట్టి లాగినట్టు అనేక మంది భక్తులను షిర్డీ లాగుచున్నారని, భక్తులు ఏ పని చేసిన భగవంతుని ప్రార్ధించి చేయాలని అలా చేస్తే ఎవరు తప్పు చేయరని బాబా

నేటి యువత

# శ్యాం ప్రసాద్ ముఖర్జి అడుగుజాడలలో నడవాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్23):దేశం కోసం ప్రాణాలర్పించిన జనసంఘ అధ్యక్షులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మార్కాపురం పాత బస్టాండ్ నందు బీజేపీ నాయకులు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశంలో ఇద్దరు ప్రధానులు రెండు జెండాలు రెండు చట్టాలు ఉండకూడదు అంటూ శ్యాం ప్రకాష్ పోరాటాలు చేశారని దేశ సమైక్యత కోసం శ్యాం ప్రకాష్ ముఖర్జీ ప్రాణాలు అర్పించారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత అని కొనియాడారు. నేటి యువత శ్యాం ప్రసాద్ ముఖర్జిని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం దేశం అభివృద్ధి కోసం వారి అడుగుజాడలలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మి,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, రామకృష్ణ, శివప్రసాద్, ఏ సుబ్బారావు జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పూల సుబ్బయ్యకు ఘన నివాళి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్23): వెలుగొండ ప్రాజెక్టు స్ఫూర్తి దాత పూల సుబ్బయ్యకు సీపీఐ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. సోమవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో పూల సుబ్బయ్య 38వ వర్ధంతి వేడుకలు నిర్వహించి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేశాడని అన్నారు. ఏఐటీయూసీ లో కూడా కీలక పాత్ర పోషించాడని అన్నారు. 1962, 1967లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి కమ్యూనిస్ట్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి ఆ ఎన్నికలలో గెలుపొందాడన్నారు. సాగు, తాగు నీటి సౌకర్యాలు లేక కరువు తాండవిస్తున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి కృష్ణానది జలాలను తరలించాలని ఆయన పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపాడన్నారు. ఆయన కృషి ఫలితంగానే ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభమయ్యింది అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అహర్నిశలు పాటుపడిన పూల సుబ్బయ్య పేరును దానికి పెట్టాలనే ప్రజల డిమాండును అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అంగీకరించి వెలుగొండ ప్రాజెక్టు కు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అని నామకరణం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి కి ఏకైక ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్23): జూలై 10 వ తేదీన రాబోవు గురు పౌర్ణమి పండుగ ను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దొనకొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారంఎర్రగొండ పాలెం మండలంలోని నర్సాయపాలెం,గంగపాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం చేయడం జరిగింది. ఎందుకు శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువు గా పూజించాలో గొప్పతనం వివరించడం జరిగింది.గురువు గు ణాతీతుడు అలాగే రూ పవర్జితుడు , గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు.ఇంకా గుంద్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చునని ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటామనీ పూర్వము గురువు గుంద్రాయి లాంటి వాడు సామెత గా అనెడి వారు , ఆది అంత్యము లేని గుంద్రాయి కి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు.దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి... ఆషాడ మాసం లో చంద్రుడు గుంద్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- దొనకొండ కమిటీ, అధ్యక్షులు, సభ్యులు టి.ఏడుకొండలు, ఏ చెన్నకేశవులు, ఏ బాల రంగయ్య, టి. నవీన్, ఏ కాశీ లక్ష్మి, ఏ వైష్ణవి, జి సరస్వతి, బి సీతమ్మ లు పాల్గొన్నారు.

---

చెప్పారని తెలిపారు. భక్తులు బాబా ను కొలుచు మార్గం అతి సులువు అని సాయి సాయి అని నామము స్మరిస్తూ సాయి రూపాన్ని దర్శిస్తే బాబా సర్వదా కాపాడు తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, కార్యదర్శి గోపాలుని హరిహర రావు, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యచులు రామడుగు గోపి, జాయింట్ సెక్రటరీ చల్లా పవన్, కమిటీ సభ్యులు గోపాలుని కృష్ణ మోహన్, కరీం, గోపిశెట్టి కొండయ్య, విజయ్, మహిళా సంఘ సభ్యులు రావిక్రింది రమ, గౌరీ, అలవాల సుబ్బరత్నమ్మ, మల్లేశ్వరి సాయి భక్తులు పాల్గొన్నారు.

# పూలసుబ్బయ్య ఆశయాల కోసం పనిచేయాలి

## పార్టీ కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు





అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్ 23): కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి అలుపెరగని పోరాటాలను నిర్వహించిన సీపీఐ నాయకులు పూలసుబ్బయ్య ఆశయాల కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. దివంగత నేత పూల సుబ్బయ్య 38వ వర్ధంతి సభ సోమవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవనంలో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి ఎస్ కె కాశిం అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ నాడు ఉన్నత ఉద్యోగాన్ని సైతం వదులుకొని ప్రజా సేవకు అంకితం కావాలనే దృఢ సంకల్పంతో సీపీఐలో చేరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన గొప్పనేత పూలసుబ్బయ్య అని అన్నారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే మరోవైపు నీతి నిజాయితీ, నిబద్ధతతో పేదల పక్షాన రాజీలేని పోరాటాలను కొనసాగించారని ఆయన గుర్తు చేశారు. నిరంతరం కరువు కాటకాలతో సతమత మవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం స్వర్గీయ గుజ్జుల యలమందారెడ్డి, సానికొమ్ము కాశిరెడ్డి, రావులపల్లి చెంచయ్య తదితర నాయకులతో కలిసి పూలసుబ్బయ్య అనేక ఉద్యమాలు చేపట్టారని, పోరాటాల ఫలితంగానే వెలుగొండ ప్రాజెక్టు 1 నిర్మాణ పనులు తుది దశకు చేరకున్నాయని ఆయన అన్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించి మూడు దశాబ్దాలు దాటుతున్నప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల అటు టీడీపీ, ఇటు వైసీపీలకు చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక పంటకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పశ్చిమ ప్రాంత ప్రజానీకానికి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కావడం ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఆందోళన, పోరాటాలే శరణ్యమని కావున ఆ దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ పాలకవర్గాలు అనుసరిస్తున్న తిరోగమన విధానాల ఫలితంగా రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె నాసరయ్య మాట్లాడుతూ పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప ఉద్యమనేత పూలసుబ్బయ్య అని అన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ పార్టీలకు వర్గాలకు రహితంగా అన్ని వర్గాల ప్రజలు ఆదరించే నేత పూలసుబ్బయ్య అని అన్నారు. స్వర్గీయ పూల సుబ్బయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పూలసుబ్బయ్య కుమార్తె పూల సునందిని, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొండయ్య, మాజీ కౌన్సిలర్ చిత్తారి పెద్దన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకెఎం రఫీ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో ,,,

# యువత పోరు విజయవతం



అగ్నిన్యూస్,నంద్యాల(జూన్23): జిల్లా కేంద్రంలో వైయస్సార్ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాలతో బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్, వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం విద్యార్థి విభాగం నాయకులు వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు వేశాం

## మంత్రి లోకేష్



అగ్నిన్యూస్,అమరావతి (జూన్23): ప్రజాప్రభుత్వం వచ్చాకే ప్రజల్లో చిరునవ్వు వచ్చిందనీ మంత్రి లోకేష్ అన్నారు. పెన్షన్లకు రూ. 34వేల కోట్లు ఖర్చు చేస్తున్నామనీ,అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ అమలుతో పాటు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 347 పోస్టుల భర్తీ,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం అని లోకేష్ అన్నారు. పవన్ నాయకత్వంలో పంచాయతీలకు మంచిరోజులు వచ్చాయనీ,పొగాకు, మామిడి, మిర్చి రైతుల సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన స్పందించామని,రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉండాలనీ విద్యార్థులకు సన్న బియ్యం పెడుతున్నామని లోకేష్ అన్నారు. ఉద్యోగుల కోసం జీవో 117 రద్దు చేయడంతో పాటు,టీచర్ల గౌరవాన్నికాపాడుతూ ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు.

## నియోజకవర్గ విద్యాశాఖ పై దృష్టి సారించిన

# ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్23):మార్కాపురం నియోజక వర్గంలోని పలు పాఠశాలలో ఉన్న వివిధ సమస్యల గురించి విద్యాశాఖకు చెందిన డిప్యూటీ డీఈవో,4 మండలాల ఎంఈఓ లతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం నియోజకవర్గంలో చదివే ప్రతి విద్యార్థి మంచి నాణ్యమైన విద్యను అభ్యసించుటకు తాను ఏ విషయంలోనైనా చొరవ చూపటానికి సిద్ధంగా ఉన్నానని విలువలతో కూడిన విద్యను విద్యార్థిని విద్యార్థులకు అందించుటకు గాను డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల ఎంఈఓ లను వారి విలువైనటువంటి సలహాలను తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని హైస్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించుటకు సాధ్యా సాధ్యాలను పరిశీలించమని కోరారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నియోజక వర్గస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు మంచి నగదు బహుమతి అందించుటకు, విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కూడా మంచి నగదు బహుమతి అందించుటకు నియోజకవర్గ శాసనసభ్యులు గా తాను సిద్ధంగా ఉన్నట్లు ఈ సమావేశంలో అధికారులకు వివరించడం జరిగినది. నియోజకవర్గంలోని 4 మండలాలలో ఎంత మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు, ఎన్ని ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 27వ తేదీన తిరిగి మరోసారి డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు నియోజక వర్గంలోని అన్ని హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్లు, ఫిజికల్ డైరెక్టర్లతో మరోసారి ఆత్మీయ సమావేశము జరపాలని కోరారు. ఈ సమావేశంలో అధికారులతో పాటు తెలుగుదేశం నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదానం వృధా కారాదు – బీజేపీ



అగ్నిన్యూస్, పొదిలి(జూన్ 23) : జనసంఘ్ స్థాపకులు స్వర్గీయ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని బిజెపి పార్టీ ఆఫీసు వద్ద నిర్వహించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ,..పండిట్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ "ఏక దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చాలేం గే" అనే నినాదంతో జాతీయ ఏకతకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు. ఆయన త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవిత పాఠాలు, భావజాలం గురించి ప్రసంగించారు. అనంతరం పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోకన్వీనర్ ఎస్డి ఖాదర్బాషా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, యూత్ ప్రెసిడెంట్ ఎస్కే రఫీ, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, లక్ష్మీనారాయణ, నూతక్కి నాగేశ్వరరావు ప్రముఖ నేతలు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళి అర్పించిన బీజేపీ నాయకులు



అగ్నిన్యూస్, గిద్దలూరు (జూన్ 23):

పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సంధర్భంగా పట్టణ బీజేపీ ఆఫీస్ లో వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పార్టీ ఏర్పాటు చేసి వారు పశ్చిమ బెంగాల్ లో జన్మించి చిన్న వయసులో యూనివర్సిటీ ఛాన్సలర్ గాను, నెహ్రూ కేబినెట్ లో మంత్రి గాను పనిచేసి కాశ్మీర్,పాకిస్తా ఏర్పాటుకు నెహ్రూ నిర్ణయానికి వ్యతి రేకంగా మంత్రి పదవి వదులు కోవడం జరిగిందన్నారు. కాశ్మీర్ ,భారత దేశము లో ఎప్పటికీ అంతర్భాగం అని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తరుణము లో ఆయనను అరెస్టు చేయడం జైల్ లో అనుమానాస్పదంగా మరణించడం జరిగింది అని,ఆ రోజును శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదానం ధివస్ గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అనుమానస్పద మరణము ప్రభుత్వం నిజాలు నిగ్గు తేల్చడానికి ప్రయత్నము చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,పట్టణ బిజెవైఎం అధ్యక్షులు ఆల పాటి సాయి చరణ్,జిల్లా ఒ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రం,సీనియర్ నాయకులు శివపురం రవి,నియోజక వర్గ ఎస్ సి మోర్చ ఇంఛార్జి ప్రసాద్,సురేష్,జనార్ధన్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమీషనర్

అగ్ని న్యూస్ పొదిలి....కమిషనర్ పొదిలి వారు పట్టణం లో జరుగుతున్న పారిశుధ్యపు పనులను పర్యవేక్షించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి మరియు షాదిఖానా పరిసరాల్లో మురికి కాలువ లో సిల్ట్ పేరుకు పోయినందున వాటర్ ఫ్లో లేకపోవడం వలన దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు తీవ్ర అసౌకరానికి గురి అవుతున్నారని గమనించారు. సదరు మురికి కాలువ పరిశీలించినపుడు మురికి కాలువపై ఉన్న చిల్లర కొట్టు ఉన్న బంకు మరియు టిఫిన్ సెంటర్ యజమానులను రేపటిలోగా మురికి కాలువ మీద ఉన్న బంకు మరియు టిఫిన సెంటర్ తొలగించాలని సదరు యజమానులను ఆదేశించారు. తదనంతరం పొదిలి పురపాలక సంఘం శ్మశాన వాటికలో ఉన్న ముళ్ళపొదలు మరియు పిచ్చిమొక్కలు తొలగించే పనులను పర్యవేక్షించడమయినది. శ్మశాన వాటికలో ముళ్ళపొదలు మరియు పిచ్చిమొక్కలు తొలగించిన తర్వాత "హరితాంధ్ర" ప్రోగ్రామ్ లో భాగంగ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

కొత్త బస్టాండ్ ఎదురుగా కొందరు దుకాణం లీజు దారులు దుకాణం వద్ద రోడ్డును ఆక్రమించి మట్టి దిబ్బలు వేయడం గమనించారు. సదరు మట్టిదిబ్బలు వెంటనే తొలగించని యడల సంబంధిత దుకాణాలను సీజ్ చేయడం జరుగునని దుకాణం లీజు దారుణ్ని హెచ్చరించారు. దుకాణాల ముందు మట్టి దిబ్బలుగా వేయడం వలన దుకాణం వచ్చు వాహనాలు ఖాళీ స్థలం లో వాహనాలు ఆపుటకు వీలు లేకుండ మట్టి దిబ్బలు వేయటం వలన వాహన దారులు వాహనాలను రోడ్డుపై పార్కు చేయడం వలన తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటమే గాక,వర్షం కురిసినప్పుడు మట్టి దిబ్బల కారణంగా వర్షం నీరు సాఫీగా వెళ్లకుండా రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలకు,వాహన దారులకు మరియు పాద చారులకు తీవ్ర అసౌకర్యంగా వున్నది. కాబట్టి ఇప్పటినుండి ఇలాంటి మట్టి దిబ్బలు వేసే ప్రయత్నం చేయవద్దని సూచించారు. విశ్వనాధపురం 3 వ లైన్ మరియు కాలేజీ రోడ్డు పరిసర ప్రాంతాల్లో సాగర్ వాటర్ లో మురికి నీరు కలవటం వలన కలుషితనీరు ట్యాపుల్లో వస్తున్నదని కమిషనర్‌కి పిర్యాదు అందడం తో సంబంధిత సిబ్బందితో విశ్వనాధపురం పైపు లైన్లను పరిశీలించారు. అలాగే మంచినీరు కలుషిత మగుటకు కారణమైన అక్రమ కనెక్షన్లను తొలగించారు.








Printed,Published and owned by kv ramanarao/aptel 0548011997,sv printers,markapur,k.ramakrishna 9441533080